

# బీఆర్‌ఎస్‌లో చేరికలు



ఇంద్రారాణికి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి హరీశ్‌రావు

- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ సిద్దిపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 31 : బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ఇంద్రారాణి బీజేపీకి రాజీనామా చేసి తన అనుచరులతో మంగళవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆమెకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిద్దిపేట అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఇంద్రారాణి తెలిపారు. ఆమెతో పాటు దాదాపు 30మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. జనరల్ సెక్రటరీ బండి రేణుక, ఉపాధ్యక్షురాలు రజిత, నిర్మల, లక్ష్మీలావణ్య తదితరులు పార్టీలో చేరారు. అదేవిధంగా పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో జరిగిన సిద్దిపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నంగనూరు మండలం ముండ్రాయికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చారగొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చల్లారం రాజిరెడ్డి, కార్యదర్శులు శివరాత్రి మల్లేశం, సందెబోయిన రాజేశ్, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్, రాకేశ్, శ్రీకాంత్, కమలాకర్, అభి, ప్రణయ్, నరేశ్, శ్రీను, దుర్గాప్రసాద్, బాలకిషన్, సంపత్, వెంకటేశ్, మహేశ్, తాడూరి శేఖర్, ముండ్రాయి రాజు, దుర్గయ్య, మధు, కాశీం, రమేశ్, సమీర్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# యోగా అభ్యాసంతో సంపూర్ణ వికాసం

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి
- విజేతలకు మెడల్స్ అందజేత



మెడల్స్ సాధించిన విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 31: విద్యార్థి దశలోనే యోగా అభ్యాసంతో సంపూర్ణ వికాసం ఉంటుందని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో విజేతలకు మంగళవారం సిద్దిపేట టీటీసీ భవన్‌లో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా యోగా విద్య దేశమంతా పురోగమిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం మంచి విద్యతోపాటు విద్యార్థులకు చక్కటి ఆరోగ్యం అందించడానికి యోగా విద్యను, పోషకాహారాన్ని అందిస్తున్నదన్నారు. యోగా విద్యను జీవితంలో భాగం చేసుకున్న వారు అన్నిరంగాల్లో విజేతలుగా నిలుస్తారన్నారు. అనంతరం విజేతలకు బంగారు, వెండి, కాంస్య మెడల్స్‌ను అందించారు.

### విజేతలు వీరే..

ఆర్టిస్టిక్ విభాగంలో విజేతలు. అండర్ 14 బాలుర విభాగంలో గోల్డ్ మెడల్ యోగేశ్వర్ (మహబూబ్‌నగర్), సిల్వర్ మెడల్ జస్వంత్ (కరీంనగర్), కాంస్య మెడల్ రోషన్‌చంద్ర (మెదక్), 17 సంవత్సరాల బాలుర విభాగంలో గోల్డ్ మెడల్ అభినవ నేత (వరంగల్), సిల్వర్ మెడల్ వరుణ్ తేజ్ (మహబూబ్ నగర్), కాంస్య మెడల్ కృష్ణ (మెదక్) సాధించారు. అండర్ 14 బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ తేజస్విరెడ్డి (రంగారెడ్డి), సిల్వర్ మెడల్ సరీష్మ (వరంగల్), కాంస్య మెడల్ సోనా (నిజామాబాద్)లు సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ లక్ష్మీప్రసన్న (వరంగల్), సిల్వర్ మెడల్ నందిని (నిజామాబాద్), కాంస్య మెడల్ వెన్నెల (మెదక్ )లు సాధించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహకులు సతీష్, అశోక్, ఉప్పలయ్య, వెంకటస్వామి భాస్కర్‌రెడ్డి, శుభకర్‌రెడ్డి, సుజాత, సువర్ణ లత, మాలతి, రజిత, శ్రీనివాసులు, వెంకటనర్సయ్య, అశోక్, రామ్‌నర్సయ్య, నవీన్, మురళి, బాబు , రాజమోహన్‌గౌడ్, రఫత్ పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

హుస్నాబాద్, అక్టోబర్ 31 : విద్యార్థినులు, యువత మహిళా చట్టాలపై అవగాహన ఉండాలని సీఐ ఎర్రల కిరణ్ సూచించారు. మంగళవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా 8712667343 నంబరుకు వాట్సాప్ చేస్తే వెంటనే షీటీమ్ స్పందిస్తున్నదన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రామచంద్రారెడ్డి, ఎస్సై తోట మహేశ్ షీటీమ్ సభ్యులు సైదయ్య, స్వప్న, ప్రశాంతి, మల్లేశం, శివకుమార్ పాల్గొన్నారు

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



అధికారులకు సూచలను ఇస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్‌పాటిల్

దుబ్బాక, అక్టోబర్ 31 : శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. మంగళవారం దుబ్బాకలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు సజావుగా ఎన్నికలు జరిగేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడనున్నదన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిసేత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం దుబ్బాకలో స్ట్రాంగ్‌రూమ్, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్, మెటీరియల్ రూమ్‌ను పరిశీలించారు. ఆయన వెంట దుబ్బాక ఆర్వో, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావు వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

## మంత్రి కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 31 : సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ప్రధాన రహదారి వద్ద మంగళవారం మంత్రి హరీశ్‌రావు కాన్వాయ్‌ని పోలీసులు తనిఖీ చేశారు. విధి నిర్వహణలో భాగంగా తనిఖీ చేసిన పోలీసులకు మంత్రి సహకరించారు. మంత్రి వాహనంతోపాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీకి సహకరించిన మంత్రికి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సింహగర్జనకు తరలిరావాలి



మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు సాయన్నగారి శ్రీనివాస్‌చారి

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 31 : విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హైదరాబాద్ నాగోల్ శుభం గార్డెన్‌లో ఈ నెల 2 తలపెట్టిన మహాజన సింహగర్జనకు పెద్దఎత్తున జిల్లా నుంచి విశ్వ బ్రాహ్మణలు తరలిరావాలి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయన్నగారి శ్రీనివాసచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహాజన సింహగర్జన సభకు జిల్లా నుంచి విశ్వబ్రాహ్మణలు పెద్దసంఖ్యలో తరలిరావాలన్నారు. హక్కుల సాధన కోసం పిడికిలి బిగించి ఉద్యమించడానికి సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేణు, కుమారస్వామి, రమేశ్‌చారి, శ్రీనివాస్‌చారి, రవి, మహేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసు ఫ్లాగ్ మార్చ్



గాంధీనగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సీఐ కిరణ్, పోలీసులు, ప్రత్యేక బలగాలు

హుస్నాబాద్/హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 31: హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో స్థానిక పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, దీనిని ప్రతి ఒక్క ఓటరు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు ఆశ చూపితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసుశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నదని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర వస్తువులు అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు తోట మహేశ్, వివేక్, కేంద్ర బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.